మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
22 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం.

- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం.
- విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు సన్మానం.
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మృతి పరేడ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్.






**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లోని పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్, పోలీస్ కమీషనర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులను స్మరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం లడక్ సరిహద్దు ప్రాంతంలో ప్రాణ త్యాగం చేసిన వీరుల స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది పోలీస్ శాఖ నిత్యం ప్రదర్శించే నిబద్ధత, త్యాగం, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో ప్రగతికి తోడుగా ప్రజలకు భరోసా, రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యుల త్యాగాలను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాలని తెలిపారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా ఆధునిక పోలీసింగ్ ప్రస్తుతం నేరాల స్వరూపం వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు సహా కొత్త తరహా నేరాలు వెలుగు లోకి వస్తున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీసింగ్ విధానాలను ఆధునీకరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో వినియోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధనలో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం రెండు ముఖ్యమైన విభాగాలని, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. అమరవీరుల త్యాగాలు దేశానికి స్ఫూర్తి పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా సైనికులతో పోరాడుతూ దేశ సరిహద్దులను కాపాడే క్రమంలో 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. చివరి శ్వాస వరకు దేశ రక్షణ కోసం పోరాడిన వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించు కుంటున్నామని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను నియంత్రించడం వంటి బాధ్యతలను పోలీసులు నిరంతరం నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో నక్సలిజం, తీవ్రవాద సమస్యలు తీవ్రంగా ఉండేవని, పోలీసుల నిరంతర కృషి, త్యాగాల ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లు శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా నలుగురు పోలీసు సిబ్బంది తమ ఇంటి స్థలాలకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు సంబంధిత ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, సాంబరాజు, నర్సింహారావు సిఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.

- కొంపెల్లి రామయ్య ఖమ్మం జిల్లా అరసం అధ్యక్షులు.





**కొత్తగూడెం అక్టోబర్ 21 మీ వార్త:**

బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కవి రచయిత విశ్లేషకుడు కొంపెల్లి రామయ్య అధ్యక్షతన “ఓటు మన హక్కు” అంశం పై కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయం వల్ల దాదాపు పదమూడు కోట్ల ఓట్లు గల్లంతు అయ్యాయని, వారిని ఆప్సెంట్ ,షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓట్ల పేరుతో తొలగించారని, తద్వారా వారు ఓటు హక్కును కోల్పోయారని, ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని, వాస్తవాలు పరిశీలించి ఒక్క ఓటుకూడా పోకుండా చూడాలని ఎలక్షన్ కమిషనర్ ను కోరారు. సీపీఐ జిల్లా సహ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కని, అది రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు అని, ఓటరు జాబితా సవరణ పేరుతో ఓట్లు తొలగించడం అన్యాయమని, ఓటు కోల్పోయిన వారందరికీ ఓటు హక్కు వచ్చేలా పోరాడుతామని, దీనిపై ఖమ్మం అభ్యుదయ రచయితల సంఘం కవి సమ్మేళనం నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేయడం అభినందనీయమని వివరించారు. సి ఐ టి యు రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలీయంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని , తద్వారా భవిష్యత్తులో ఉత్తమ నాయకులను ఎన్నుకొని తమ దేశ భవిష్యత్తును ప్రపంచ పటంలో గొప్పగా నిలుపుకోవచ్చని వివరించారు. అరసం జిల్లా గౌరవాధ్యక్షులు తోటపల్లి సృజన్ కుమార్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ కలంలో శిస్తు కట్టే వాళ్లకు, గ్రాడ్యుయేట్స్ కు ఉన్నత స్థాయిలో ఉన్నవాళ్ళకు మాత్రమే ఉండేదని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన అంబేద్కర్ రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని, ఓటు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని వివరించారు. జిల్లా అరసం ఉపాధ్యక్షులు డా. ఆంజనేయులు మాట్లాడుతూ ఓటు హక్కు పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, వోటువిలువ తెలుపాలని వివరించారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగోతు జయవాసు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఓటర్ల జాబితా సవరణ పేరుతో చేసిన పొరపాట్లు సరిచేయాలని వివరించారు. అనంతరం “ఓటు మన హక్కు” అనే అంశం పై కవి సమ్మేళనం అరసం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి రామయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కవులు కవయిత్రులు ఓటు ప్రాముఖ్యత, ప్రస్తుతం జరుగుతున్న దేశ పరిణామాలు, ఓటు నష్ట పోయిన వారికి ఎలా న్యాయం చేయాలి, దీనిపై జరుగుతున్న ఉద్యమం రీతులపై తమ కవిత్వం వినిపించి తమ వంతు బాధ్యతను నిర్వహించారు. అనంతరం జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం లో పాల్గొన్న కవులకు కవయిత్రులకు ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు కళాకారులు సాహితీ వేత్తలు, సాహితీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిలో వైభవంగా దుర్గాష్టమి వేడుకలు.

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు.
- కోనేటి స్నానాలు.. స్వామివారి అభిషేకాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.




**సత్తుపల్లి అక్టోబర్ 20 మీ వార్త ఆర్ సి:**




పెనుబల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం దుర్గాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. పరాభవ నామ సంవత్సరం అష్టమి తిథిని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు తరలివచ్చారు. పవిత్ర కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ నీలాద్రీశ్వర స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## ఆకుల వెంకటేశ్వర్లుకు నివాళులు.



**ఖమ్మం అక్టోబర్ 21మీ వార్త ప్రతినిధి:**
ఖమ్మం, దంసలాపురము మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు అకాలమరణం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్ట్ బోర్డర్ కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, నగర కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాసరావు , గుండపనేని నాగేశ్వరరావు, బండారు రామ కృష్ణ శ్రద్ధాంజలి ఘటించారు . వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారుడు సుందరయ్య, వారి తమ్ముళ్ళు, కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.

**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**



ఖమ్మం లో గ్రానైట్ మార్కర్ యూనియన్ సాంప్రదాయం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్తీకమాసం సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది. కాబట్టి పాత పాలక వర్గసభ్యులను ఎన్నుకొని నవంబర్ 17 వ తారీకుతో రెండు సంవత్సరాలు పూర్తి అయిపోతాయి. కాబట్టి గౌరవ సలహాదారులు



నరేందర్, మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, అక్టోబర్ 20 వ తారీకు విజయదశమి పండుగ సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ రిలీజ్ చేయడం జరిగినది. నవంబర్ ఆరో తారీకు నామినేషన్ తొమ్మిదో తారీఖు విత్ డ్రా చేయడం జరుగుతున్నది. ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ లో ప్రెసిడెంట్ గా ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పోటీపడే అభ్యర్థులకి 9 వ తారీకు గుర్తులు కేటాయించడం జరుగుతుంది. కాబట్టి ఎలక్షన్ కోసం పోటీ పడే వ్యక్తులు నునావత్ కిషన్, ఎస్.కె పాష, కే వెంకటేష్ పోటీ పడుతున్నారు. ఎవరు గెలిచిన రెండు సంవత్సరాలు అధ్యక్షుడు పదవులు ఉంటాయి. మిగతా అన్ని పోస్టులు నవంబర్ 17 వ తారీకున ప్రకటిస్తామని కార్యవర్గ సభ్యులు తెలియజేసారు.

## బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కసిరెడ్డి సింధూరెడ్డి

**శేరిలింగంపల్లి** బిజెపి చందానగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్, బిజెవైఎం తెలంగాణా మాజీ ఉపాధ్యక్షురాలు కసిరెడ్డి సింధూరెడ్డిని బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా నియమించారు. ఈ విషయాన్ని బిజెవైఎం జాతీయ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ హెమాంగ్ జోషీ మంగళవారం నాడు ప్రకటించారు. తెలంగాణకు చెందిన యువ మహిళా నాయకురాలికి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చిన అగ్రనాయకత్వం నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ట్రాఫిక్ ఎస్ఐ కేశవ్

**భద్రాచలం అక్టోబర్ 21 మీ మన వార్త:**



పోలీస్ అమరవీరుల దినోత్సవం అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు వీరుల ధైర్యసాహసాలను, అంకితభావాన్ని గుర్తుచేసుకునే పవిత్రమైన సందర్భమని ట్రాఫిక్ ఎస్ఐ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజంలో శాంతి, భద్రతలను నెలకొల్పేందుకు కృషి చేసిన అమరుల సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. అంతేకాకుండా దేశ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ, విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని , పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరులైన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఘన నివాళులర్పిస్తూ, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎండనక, వాననక, పగలనక, రాత్రనక నిరంతరం విధులు నిర్వహిస్తు పండుగలు, వేడుకలు, అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేసే సేవలు ఎంతో విలువైనవని ఎస్ఐ పాడాల కేశవ్ పేర్కొన్నారు.

## బ్లూ ఇండియా పార్టీ ఫౌండర్ లింగన్న ఆత్మీయ పర్యటన.



**సింగరేణి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:** విజయదశమి పండుగ సందర్భంగా బ్లూ ఇండియా పార్టీ ఫౌండర్, జాతీయ వైస్ ప్రెసిడెంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ లింగన్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా, సామ్య తండాకు చెందిన వాంకుడోత్ నరేష్, మహేష్ కుటుంబ సభ్యులను ఆయన కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, హరి కుమార్, రవికుమార్, నరేష్, బాలు, శేఖర్, బోడా శివ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల బరిలో ఐ.యు. యం.యల్.

**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**



ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎన్నికల బరిలో తమ పార్టీ నుండి అభ్యర్థిని నిలుపుతున్నట్లు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ యంల్ ఐ.యు.యం.యల్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తెలిపారు.రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకీల్ ఆదేశానుసారం, ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల స్థానం నుంచి తమ అభ్యర్థి బరిలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా, ఓటు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నవంబర్ 6వ తేదీ వరకే ఓటు నమోదుకు అవకాశం ఉన్నందువలన ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరూ, ఓటు నమోదు చేసుకుని, ఓటును హక్కును వినియోగించు కోవాలని ఆయన పట్టభద్రులకు సూచించారు.ఓటు నమోదులో ఏమైనా ఇబ్బందులు ఉన్నా లేదా ఓటు నమోదు కోసం సలహాలు సూచనల కోసం 94911 29513 ఫోన్ నెంబర్ సంప్రదించాలని ఆయన కోరారు.

## విధినిర్వహణలో ఆశువులు బాసిన అమర పోలీసులకు జోహార్లు.

**- పోలీసుల త్యాగం మరువలేనిది కే ఎన్ రాజశేఖర్.**

**కొత్తగూడెం అక్టోబర్ 21 మీ వార్త ఆర్ సి:**






పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజున, పోలీసు అమర వీరులను స్మరిస్తూ మొక్క నాటిన మొక్కల కె. ఎన్ రాజశేఖర్ దేశ అంతర్గత రక్షణ కోసం సంఘ విద్రోహక శక్తుల నుంచి ప్రజలకు శాంతి, రక్షణ కొరకు ప్రాణాలకు తెగించి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కార్పొరేట్, ప్రకాశం స్టేడియం ఆవరణలో పొగడ మొక్కను నాటి పోలీస్ అమర వీరులను త్యాగాలను స్మరించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మొక్కల కె.ఎన్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఏదైనా ఒక మొక్కని నాటుతూ ఫోటో వీడియో తీస్తూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోధీచే 114 వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు పొందిన మొక్కల రాజశేఖర్ మాట్లాడుతూ.. సమాజం కోసం ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల గుర్తుగా మొక్కలు నాటాలని తెలియజేశారు. తను ప్రతిరోజు ఏదైనా ఒక మొక్కని నాటే రోజు 2303 వ రోజు, గత 8 సంవత్సరముల నుండి కూడా వీరు పోలీస్ అమరవీరుల ను స్మరిస్తూ మొక్కలు నాటుతున్నారు.

# కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర.

**- మూడవ రోజు ఘనంగా కొనసాగిన జాతర.**

**కారేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

దసరా సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయల పల్లిలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి దేవాలయం వద్దప్రారంభమైన జాతర, రెండవ రోజు బుధవారం ఘనంగా కొనసాగింది జాతరకు భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూ కట్టారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది.తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ప్రతి ఏటా ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి, కోట మైసమ్మ తల్లిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అదేవిధంగా ఈ సంవత్సరం జాతర ప్రారంభమైన మంగళవారం నుండి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనాల పూజలకు ఈ దేవాలయం ప్రసిద్ధి చెందింది.




రాత్రింబవళ్లు కొనసాగే ఈ జాతరలో వేలాది మంది భక్తులు ఇప్పటికే తమ వాహనాలకు పూజలు చేయించారు. జాతరకు వచ్చిన యువతీ యువకులు, పిల్లలు, జాతర అంతా కలియ తిరుగుతూ, రకరకాల దుకాణాలలో తమకు నచ్చిన బూరలు వంటి వాటిని కొనుగోలు చేస్తూ, సరదాగా బూరెలు ఊదుకుంటూ ,జాతరలో ఏర్పాటుచేసిన రంగులరాట్నాలపై కూర్చుని,



సరదాగా తిరుగుతూ సంతోషంతో జాలీగా గడిపారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మాట్లాడుతూ, జాతర ఇంకా నాలుగు రోజులు పాటు కొనసాగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ ను నావత్ సాగర్ కారేపల్లి ఎస్ ఐ బైరు గోపి లు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఖమ్మం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కోసం వామపక్షాలతో కలిసి బిఆర్ఎస్ పోరుబాట.

**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

స్థానిక సంస్థల హక్కుల పరిరక్షణ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలపై మహా ధర్నాకు పిలుపు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో న్యాయం జరిగేలా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులను పరిరక్షించాలనే డిమాండ్‌తో వామపక్ష పార్టీలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నిరసన బాట పట్టింది. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీతాతా మధుసూదన్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ బి అర్ యస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ తీర్మానంతో పారదర్శకంగా జరిగేది. కానీ నేడు గ్రామసభ తీర్మానం లేకుండా, ఇందిరమ్మ కమిటీల పేరుతో సొంత పార్టీ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. స్థానిక సంస్థల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులను కాలరాస్తున్నారు. అందినకాడికి



దోచుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు అని తీవ్రంగా విమర్శించారు.మా ప్రధాన డిమాండ్లు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు లాటరీ పద్ధతిలో, పారదర్శకంగా జరపాలి.కాంగ్రెస్ నాయకులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, సర్పంచులు ఇచ్చిన లిస్టును ఫైనల్ చేయాలి.వితంతువులు, దివ్యాంగులు, ఇళ్లు కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పేదలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాలతో కలిసి చేస్తున్న ఈ ఉమ్మడి పోరాటం ప్రజా సమస్యలపై నాంది కానుందని పేర్కొన్నారు.రేపటి ధర్నా బిఆర్ఎస్,



సీపీఎం , సిపిఐఎమ్మెల్ మాస్ లైన్, యంల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రేపు 22 అక్టోబర్ 2026న ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నాము. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, ఖమ్మం నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లం వేణు, పగడాల నాగరాజు, ఎండీ ఖమార్, పొట్ల శ్రీనివాస్, ముత్యాల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, బాసబోయిన వీరన్న, అచ్చయ్య, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక ఆత్మీయ బంధాల వేదిక.

**- ఖమ్మంలో ఘనంగా గడల వంశీయుల సమ్మేళనం.**

**- ప్రజాసేవలో రాణించేందుకు ఆశీర్వదించాలని డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపు.**

**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం లో ఎక్కడా జరగని విధంగా రక్తసంబంధాలు, అనుబంధాలకు పెద్దపీట వేస్తూ గడల వంశీయులు, వారి ఆడబిడ్డల కుటుంబాల ఆత్మీయ కలయిక బుధవారం ఖమ్మంలో అత్యంత వైభవంగా జరిగింది. సుమారు 50 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న వంశీయులు, ఆడబిడ్డలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ హెల్త్ డైరెక్టర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గడల పెద్దల ఆలోచనలతో రూపుదిద్దుకున్న ఈ సమ్మేళనానికి కేవలం స్థానికులే కాకుండా ముంబై, హైదరాబాద్, బెంగుళూరు , చెన్నై వంటి సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గడల వంశీయులు సైతం తరలివచ్చారు. దాదాపు ఏడు తరాల చరిత్ర కలిగిన గడల వంశం తమ మూలాలను మర్చిపోకుండా, భవిష్యత్ తరాలకు తమ బంధుత్వాలను పరిచయం చేసేలా ఈ వేడుకను నిర్వహించుకున్నారు. సాధారణంగా వంశ వృక్షం అంటే కేవలం మగవారి పేర్లతోనే ఉంటుందని, కానీ ఇంటికి దీపంలా వెలుగునిచ్చే ఆడబిడ్డలను, వారి కుటుంబాలను కలుపుకొని ఇలాంటి వేడుక నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందని వక్తలు కొనియాడారు. వేదికపై మాట్లాడిన వంశ పెద్దలు గడల వంశ మూలాలను, తరతరాల చరిత్రను సభికులకు వివరించారు. పూర్వం సుదూర గ్రామల నుంచి ఖమ్మంలోని కాల్వొడ్డు ప్రాంతానికి వలస వచ్చిన పెద్దలు ఎంతో కష్టపడి, ఐకమత్యంతో కుటుంబాన్ని వృద్ధిలోకి తెచ్చారని గుర్తుచేశారు. గడల ముత్తయ్య, గడల లక్ష్మయ్య, గడల రామలింగయ్య, గడల ఎల్లయ్య, గడల నరసయ్య వంటి పెద్దలు వేసిన బలమైన పునాదుల వల్లే నేడు గడల వంశం ఇంతటి స్థాయికి చేరుకుందని కొనియాడారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలుగా ఒకే ఇంట్లో ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, నేడు కాలక్రమేణా ఉపాధి నిమిత్తం వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, మళ్లీ అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడానికి ఇలాంటి



సమ్మేళనాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నేటి యువతరం తమ పెద్దలను, రక్తసంబంధీకులను గుర్తుపట్టేందుకు ఈ వేదిక ఒక వారధిలా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ వంశం తరతరాలుగా సమాజ సేవలో ముందుందని గుర్తుచేశారు. 80 ఏళ్ల క్రితమే తమ పూర్వీకులు దేవాలయాల నిర్మాణానికి కృషి చేశారని, ముత్యాలమ్మ గుడి, శివాలయం, శ్రీరామనవమి ఉత్సవ కమిటీలలో గడల వంశీయుల పాత్ర మరువలేనిదని తెలిపారు. సమాజంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడం తమ ఇంటి సంప్రదాయమని, కరోనా కష్టకాలంలో వేలాది మందికి వైద్య సహాయం అందించే అవకాశం ఆ భగవంతుడు తనకు కల్పించాడని పేర్కొన్నారు.అనంతరం తన రాజకీయ ప్రస్థానం, భవిష్యత్ లక్ష్యాల గురించి గడల శ్రీనివాసరావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రభుత్వ వైద్యుడిగా, ప్రజారోగ్య సంచాలకులుగా హెల్త్ డైరెక్టర్‌గా తన వంతు సేవలు అందించానని, అయితే సమాజంలో మార్పు తీసుకురావడానికి, పేద ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయడానికి రాజకీయ వేదిక ఎంతో అవసరమని భావించి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టినట్లు తెలిపారు. రాజకీయాల్లో ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా విమర్శించే ఉద్దేశం తనకు లేదని, కేవలం నిర్మాణాత్మక, విలువలతో కూడిన రాజకీయాలు చేయాలన్నదే తన అభిమతమని స్పష్టం చేశారు. సమాజ హితం కోరే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు తనను ఎంతగానో ఆకర్షించాయని అన్నారు. పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన అపారమైన నమ్మకంతో ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించారని శ్రీనివాసరావు సభాముఖంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఈ సువర్ణావకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని



హామీ ఇచ్చారు. ఉన్నత విద్యావంతులు, సేవాభావం కలిగిన వ్యక్తులు చట్టసభల్లోకి అడుగుపెట్టినప్పుడే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, ఈ ప్రజా ప్రస్థానంలో తనను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని సభికులను, ప్రజలను ఆత్మీయంగా కోరారు. ఇంటి బిడ్డగా తనకు కుటుంబ సభ్యులు, ఆడబిడ్డల అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ ఆత్మీయ కలయిక తనకు కొండంత బలాన్ని, నూతనోత్సాహాన్ని ఇచ్చిందని భావోద్వేగంగా మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికగా గడల శ్రీనివాసరావు మరో కీలక ప్రకటన చేశారు. గడల వంశీయులు, ఆడబిడ్డల కుటుంబాలలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు గడల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన తండ్రి గడల రామలింగయ్య జ్ఞాపకార్థం ఇప్పటికే జీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నప్పటికీ, వంశీయుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఈ కొత్త ట్రస్ట్‌ను తీసుకొస్తున్నట్లు చెప్పారు. పేద పిల్లల చదువులు, అత్యవసర వైద్య ఖర్చులు, ఆడబిడ్డల పెళ్లిళ్లు, యువతకు ఉపాధి కల్పనలో ఈ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ట్రస్ట్ కోసం తన వంతుగా తక్షణమే రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఆర్థికంగా స్థితిమంతులైన వంశీయులు కూడా తమ వంతు సహకారం అందించి, కష్టాల్లో ఉన్న తోటి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ కలయిక కేవలం ఒక్క రోజుకే పరిమితం కాకూడదని, ప్రతి ఏటా లేదా రెండేళ్లకోసారి క్రమం తప్పకుండా నిర్వహించుకుంటూ ఈ బంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఆటపాటలు, పాత జ్ఞాపకాల నెమరువేతలతో, కుటుంబ సభ్యుల ఆనంద భాష్పాలతో ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమ నిర్వాహకులకు, వంటకాలు సిద్ధం చేసిన వారికి, వేదికను అలంకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలి.

- మొదటి ప్రాధాన్యత ఓట్లు తోనే విజయం సాధించాలి-జారె.
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం.

**అశ్వారావుపేట అక్టోబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైభవంగా శ్రీ విజయదుర్గా అయ్యప్పస్వామి ఆలయ 11వ వార్షికోత్సవం.

- కన్నులపండువగా అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి, దుర్గామాత పడిపూజలు.
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం. మహా అన్నదానంలో పాల్గొన్న భక్తజనం.

**సత్తుపల్లి అక్టోబర్ 21 మీ వార్త అర్ సి:**

పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కొలువుదీరిన శ్రీ విజయదుర్గా అయ్యప్పస్వామి దేవాలయ 11వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాటిపర్తి వీరబ్రహ్మాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో అయ్యప్ప స్వామి, దుర్గామాతలకు నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున దుర్గమ్మవారికి, అయ్యప్ప స్వామికి నవనీత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేపట్టారు. నారాయణ సేవలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి పూజ, దుర్గామాత పడిపూజలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెండు పూజలు ఏకకాలంలో అత్యంత వైభవంగా జరగడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది. దీపాల వెలుగులు, భక్తుల అయ్యప్ప నామస్మరణలు, అమ్మవారి భజనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రెండు పడిపూజలను వీక్షించేందుకు భక్తులకు రెండు కళ్లూ చాలనంత అద్భుతంగా వేడుకలు సాగాయి.మండలంలోని పరిసర గ్రామాల నుంచి అయ్యప్ప మాలధారులు, భవానీ మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సత్తుపల్లి పట్టణంలోని 22 వార్డుల నుంచి భక్తులు భారీగా హాజరుకావడంతో





ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్వామివార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు చల్లగుళ్ల నర్సింహరావు, తుమ్మూరు వెంకటరెడ్డి, పొంగ్రీ పాపారావు, ఆర్.వి.ఆర్., శ్రీకాంత్, అయ్యప్ప, సురేష్, కృష్ణారావు, అబ్దుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# వలస కూలి పై వ్యక్తి దాడి.

- తీవ్రగాయాలైన కూలిని ఖమ్మం అసుపత్రికి తరలింపు.
- దాడి చేసిన వ్యక్తి పై పోలీస్ కఠిన చర్య తీసుకోవాలి.. వ్యకాస డిమాండ్.

**కారేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

ఉపాధి కోసం ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన 19 ఏళ్ల వలస కూలీపై వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన సింగరేణి మండలం మాణిక్యారంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..బతుకు దెరువు కోసం కొందరు యువకులు ఇతర రాష్ట్రం నుంచి వచ్చి మాణిక్యారం ప్రాంతంలో కూలి పని చేసుకుంటున్నారు. వలస కూలీ రాజు (19) అనే యువకుడు మాణిక్యారంలో ఓ వ్యక్తి వద్ద కూలీ పనులకు కుదిరాడు. నెల రోజు క్రింత అ వ్యక్తి వద్ద నుండి పని మానివేసి మరో రైతు వద్ద పనికి కుదిరినాడు. దీనిని మనస్సులో పెట్టుకున్న సదరు వ్యక్తి బుధవారం వలస కూలి రాజుపై దాడి చేశారు. ఈ ఘటనలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని ను స్థానికులు కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా పోలీస్ వారు వివరాలు సేకరించి అతనిని కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అతనిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలి వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు కుటుంబాన్ని పోషించుకునేందుకు సుదూర ప్రాంతం నుంచి వచ్చి వలస కూలి రాజు పై మాణిక్యరం గ్రామానికి చెందిన భూక్య కోటయ్య అనే రైతు దాడి చేయడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీవ్రంగా గాయపడిన రాజుని సహచర కూలీలు, స్థానికులు ఫిర్యాదు చేయుటకు వస్తే కేసు నమోదు చేయకుండా కూలిని ఆసుపత్రికి తరలించమని సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కూలి పై




దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై విచారణ జరిపి దాడికి పాల్పడిన రైతుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అతి తక్కువ కూలి ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకోవడమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడటం సరికాదన్నారు. గాయపడిన వలస కూలి రాజు వైద్య ఖర్చులు దాడికి పాల్పడిన రైతు చెల్లించి, మెరుగైన వైద్యం అందించేలా పోలీస్ వారు చర్యలు తీసుకొవాలని భవిష్యత్తులో కూలీలపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి తదితరులు ఉన్నారు.

## మహిళలు దుర్గాదేవి స్ఫూర్తితో సంస్కృతి, దేశాన్ని కాపాడాలి

**। చేవెళ్ల :-** శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎండోమెంట్ సెల్ ధార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్) మాట్లాడుతూ, మహిళలు దుర్గాదేవి స్ఫూర్తితో హిందూ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలను తక్కువగా చూడటం, వారిపై హింసకు పాల్పడటం సమాజానికి హానికరమని పేర్కొన్నారు. దుర్గాదేవి రాక్షస సంహారం ద్వారా దుష్టశక్తులపై విజయానికి ప్రతీకగా నిలిచిందని, నేటి మహిళలు కూడా ధైర్యసాహసాలతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని అన్నారు. దేశ రక్షణలో మహిళా సైనిక అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలు, ధైర్యసాహసాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.



## తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో జర్మనీ ఉచిత జర్మన్ భాషా శిక్షణకు ఓరియంటేషన్ కార్యక్రమం.

- జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి.

**ఖమ్మం అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలకు అవసరమైన ఉచిత జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరై, శిక్షణ వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి అన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 23 న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు టిటిడీసీ కవిరాజ్ నగర్, జలాంజనేయస్వామి స్వామి దేవాలయం పక్కన, వైరా రోడ్, ఖమ్మం నందు హాజరుకావాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం. 6305157085 లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరు కావాలి.

- కామేపల్లి ఏవో బి.తారా దేవి.



**కామేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల పరిధిలో ని కామేపల్లి,పాత లింగాల రైతు వేదికలలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వర కు రైతు నేస్తం వీడియో కా న్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఏవో బి.తారా దేవి బుధవా రం తెలిపారు.ఎల్ నినో ప్రభావం,వాతావరణం,వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలాల స్థాయిలు,ఎరువుల సమతుల్య వినియోగం, ప్రకృతి వ్యవసాయం, పత్తి కనీస మద్దతు ధర కొనుగో లు, మామిడి పూత,కాయ ల నిర్వహణపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉన్నతాధికా రులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతు నేస్తం కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్ కు రైతులు, ప్రజా ప్రతినిధు లు, రైతు సంఘాల ప్రతిని ధులు హాజరు కావాలని ఆమె కోరారు. ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యమన్నారు. వ్యవసాయ అభివృద్ధియే ధ్యేయంగా కాన్ఫరెన్స్ నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు.

## దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.

- దుర్గామాత మండపం వద్ద మహా చండీ హోమం.
- ఆటపాటలతో కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు.. ఘనంగా నిమజ్జనం.

**కారేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం





దుర్గామాత మండపం వద్ద మహా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకదుర్గ అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులో భక్తులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణతో బీసీ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఊరేగింపులో మహిళలు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు, మహా చండీ హోమం, బాలికల అమ్మవారి అవతారంలో నృత్యాలు, అమ్మవారి నిమజ్జన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అనాజిపురంలో యాట బలి వేడుకల్లో పాల్గొన్న కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట :** పెన్ పహాడ్ మండలం అనాజిపురం గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా మత్స్యకారులు ఆనవాయితీగా నిర్వహించే సంప్రదాయ యాట బలి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి సంప్రదాయ వేడుకల్లో పాల్గొన్న ఆయన, గ్రామ ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిడిమేలకు దామోదర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనుములపూరి నాగయ్య, ఉపసర్పంచ్ చెన్ను భరత్ రెడ్డి, వార్డు సభ్యులు చెన్ను కృష్ణారెడ్డి, లింగమ్మ మల్లయ్య, ముస్తఫా, అనుములపూరి రాజు, లక్కపాక విలేకర్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చెన్ను జయమ్మ, మమేకమయ్యారు.



## కామేపల్లి లో వైభవంగా పూర్ణాహుతితో
# ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు.

- భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పూజలు.
- ఆకట్టుకున్న పండుగ శోభాయాత్ర.





**కామేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

గత తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. కామేపల్లి లో గురు మందిరం,ఎంపీ సెంటర్లో, రామకృష్ణాపురం సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి ఆలయా ల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపాలలో దుర్గామా తల విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు 9 రూపాలుగా అలంకరించి ప్రత్యేక పూజలు,అభిషే కాలు,హోమాలు జరుపుకు న్నారు.ఉదయం సాయం త్రం వేళల్లో అనేక మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు.ఈ సందర్భంగా దేవి విశిష్టతలను అర్చకులు భ క్తులకు వివరించారు.విద్యా ర్థులతో సరస్వతి పూజ, ఆయుధ పూజ,వాహన పూజలు తో పాటు రావణా సురుడు సంహారం నిర్వ హించారు.ఈ సందర్భంగా నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం,భగవన్నామ సంకీర్తనలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య పూర్ణాహుతితో ముగి శాయి.అనంతరం సాంప్రదా య నృత్యాలతో,కోలాటాల మధ్య విగ్రహాలను కృష్ణా జలాలలో నిమజ్జనం చేసేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో భక్త మండ లి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామ నరసయ్య,దమ్మాలపాటి శివాజీ,రఘు,వినయ్, కుమార్, కోటగిరి రాము, నాగు బండి హనుమంత రావు, నాగేష్, రవి, డాక్టర్
పూజల శివకృష్ణ, మోసం యుగంధర్, గాదె సత్యనారాయణ, సతీష్,నవీన్,సాయి, స్వర్ణ కుమార్, తోట రాము, రామకృష్ణ, గోవర్ధన్ సాగర్, అజ్మీర రమేష్, కేశ గాని శ్రీనివాస్, ఉపేందర్, మంజు నాథ్, రేవంత్, రమాకాంత్, ఏ.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సమస్యలపై పట్టింపు లేని ఐటీడీఏ.. సొందే వీరయ్య.



**భద్రాచలం అక్టోబర్ 21 మన మీ వార్త:**

భద్రాచలం ఐటిడిఎ ధర్నా చౌక్ లో గత పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ఆదివాసీల దీర్ఘకాలిక భూమి సమస్యలపై మెమోరాండం ఇచ్చినా. మాకు ఎటువంటి సంబంధం లేదు అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య విమర్శించారు. సర్వే నెంబర్ 83 ఐటీడీఏ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి గతంలో ఆ భూమిలో (ఎలిప్యాడ్) గా కేటాయించారని ప్రస్తుతం ఆ భూమి గిరిజనేతరుల చేతుల కబ్జాలో ఉన్నదని దానిపై ఐటీడీఏ పీవో విచారణ చేయాలని మెమోరాండం ఇచ్చినా ఉలుకు పలుకు లేని ఐ.టి. డి. ఏ.. పిఓ... ఆదివాసి ఉద్యమాలను గౌరవించని ఐటిడిఏపిఓ భద్రాచలం ఐ..టి.డి.ఏ.పిఓ.. గా కొనసాగడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో రాజ్యాంగ హక్కుల కోసం ఆదివాసి సంఘాలు ఉద్యమాలు చేస్తుంటే.. ప్రభుత్వ యంత్రాంగం ఆదివాసుల సమస్యలపై ఎలాంటి వివరణ ఇవ్వకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 10వ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న ఆదివాసీలు నాయకులు. పాయం సత్యనారాయణ, పూణెం సాయిదొర, కల్లూరు కిషోర్, కల్లూరి సమ్మయ్య, శ్యామల రాజబాబు, పూణెం నాగేశ్వరరావు, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కుంజ లక్ష్మయ్య, పసుపులేటి శ్రీను, ముక్తి. జనార్దన్ రావు, గట్టుపల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టాలి...

**రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా కృషి చేయాలి**



**సూర్యాపేట :** ౦౦వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.కొత్తగూడెంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలి.

- మొదటి ప్రాధాన్యత ఓట్లు తోనే విజయం సాధించాలి -జారె.
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం.



**అశ్వారావుపేట అక్టోబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు దమ్మపేట మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, మద్దిశెట్టి ప్రసాద్, పొదిలి జ్యోతి, మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, కెవి సత్యనారాయణ, పగడాల రాంబాబు, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ గట్ల నాగరాజు, పిట్టల శ్రీను, అన్నవరపు నాగేంద్రరావు, పలు పంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

# కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా దసరా పర్వదినం వేడుకలు.





- వైభవోపేతంగా పింజరమడుగులో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు.

**కామేపల్లి అక్టోబర్ 21 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండల వ్యాప్తంగా దసరా పర్వదినంను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవంతో జరుపుకున్నారు.చెడుపై మంచి సాధించిన విజయా నికి గుర్తుగా దసరా పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.బతుకమ్మ పండుగ తో పాటు దేవీ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యము నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు జరుపుకున్న అనంతరం విజయదశమి కలిపి దసరా పండుగను జరుపుకున్నారు. జమ్మి చెట్టు, శమీ పూజ, ఆయుధ పూజ, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని గ్రామ పురవీధుల్లో మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. పింజర మడుగు గ్రామంలో భక్తులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు కోలహాలంగా పండుగ వాతావరణం లో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఏటా దసరా సందర్భంగా పింజర మడుగు గ్రామంలో పంచ పాండవుల ఉత్సవ ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీ. గత ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా రామకృష్ణాపురం, పాత లింగాల తదితర గ్రామాల్లో కూడా విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వత్స శ్రీనివాస్, సిలివేరు లక్ష్మి నారాయణ, షేక్ మునీర్, జానయ్య,రాజేష్, సాంబ, వేణు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల నీటి విడుదల



పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బీఆర్ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్? విసిరారు.

**లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపం లోని మిషన్ భగీరథ అదనంగా " రా" వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పీఆర్ఎల్ఐ, ఎంజీకెఎల్ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పీఆర్ఎల్ఐ అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఎల్లూరు సమీపంలోని ఎంజీకేఎల్ఐ ఎల్లూరు రిజర్వాయర్?కు నీటిని విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నామని, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని ఆయన అన్నారు. "ఎల్లూరు జలాశయానికి నీరు విడుదల చేశాం. వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం. కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట్ నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు లేనిపోని అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు"

**వారి వల్లే రైతులకు నీటి కష్టాలు**

నీటిని ముందుకు తీసుకెళ్లండి, 10 ఏళ్లు నిర్లక్ష్యంగా ఉండి ఇప్పుడు తెలివిలేని మాటలు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మంత్రి జూపల్లి కృష్ణారావు విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక పనులు ప్రారంభించామని, ఇంకా మూడు నాలుగు నెలలో పనులు పూర్తి అవుతాయని ఆయన స్పష్టం చేశారు. లేనిపోని అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కాలువ పనులు తమ ప్రభుత్వం వచ్చాకనే ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన ప్రజలకు రైతులకు నీటి కష్టాలు వచ్చాయని ఆరోపించారు.